13

విషయము నెం. 222 :

ఆర్.సి.నెం.386/73-బి3.

విషయము :- భూ అధిగ్రహణం - నగరాభివృద్ధి సంస్థ, విశాఖ జిల్లా మరియు విశాఖ నగరపాలక సంస్థ - టి.యస్.నెం.1181 బ్లాకు నెం.52, వాల్తేరు వార్డులో భూ అధిగ్రహణం - ఎల్లమ్మతోట జంక్షన్ నుండి సర్క్యూట్ హౌస్ వరకు వాల్తేరు మెయిన్ రోడ్డు వెడల్పుచేయు ప్రపోజలును విరమించుట గురించి.

---

విశాఖ నగరాభివృద్ధి సంస్థ తన తీర్మానము నెం.792, తే/01-02-1986దీలో టి.యస్.నెం.1181/2, బ్లాకు నెం.52 వాల్తేరు వార్డులో గల ఎ.0-01590 చ.అ.లు భూమిని కాక మరియు టి.సి.నెం.1181/1లోగల ఎ.1-14801 చ.అ. విస్తీర్ణము గల భూమిని రహదారి రద్దీ ఎక్కువగా ఉండుట వలన రహదారి అవసరాలను మెరుగుపరచుటకు పార్కింగు సౌకర్యము ఎక్కువ చేయుటకుగాను భూ అధిగ్రహణ చేయుటకు నిర్ణయము తీసుకొనడమైనది. పై తెలిపిన భూమి అంతయూ ఒక క్రిస్టియన్ స్మశాన వాటికగా నమోదు కాబడియున్నది. ఈ శ్మశాన వాటిక న్యూఢిల్లీలో గల బ్రిటిష్ హై కమీషన్ డైరెక్టు కంట్రోల్ లో ఉన్నది. మరియు యిది విశాఖ క్రిస్టియన్ సిమెట్రీ బోర్డు కంట్రోలులో ఉంచబడినది. భూ అధిగ్రహణ కొరకు ఉద్దేశించిన పై ఏరియా తాలూకు డి.ఎన్ వివరములనియు తే/3-2-82దీన ఈనాడు తెలుగు న్యూస్ పేపరులో ప్రచురించబడినవి.

విశాఖ క్రిస్టియన్ సిమెట్రీ బోర్డు అధ్యక్షులు వారి లేఖ తే/20-03-1986దీలో బ్రిటిష్ హై కమీషన్ వారు పై సమాధి క్రిస్టియన్ కమ్యూనిటీకి మాత్రమే శ్మశాన వాటికగా ఉపయోగించవలెను. అది మరియొక విధముగా ఉపయోగించరాదు. శాశ్వతమైన పురావస్తు కట్టడములను స్తూపములను పగులగొట్టుట క్రిస్టియన్ కమ్యూనిటీ యొక్క మతపరమైన భావములను గాయ పరచును. అందువలన అతను పై ప్రపోజలును విరమించి, రాబోవు తరాలకు పురావస్తు కట్టడముగా ఉండుటకు సమాధిని వదలివేయుమని కోరెను.

పై అభ్యర్థన దృష్ట్యా, వుడా ఉపాధ్యక్షులు, విశాఖ క్రిస్టియన్ సిమెటరీ బోర్డు సభ్యులతో తే/22-2-87దీన మీటింగు పెట్టుటకు నిర్ణయించిరి. పై చర్చలలో విషయములు క్షుణ్ణముగా పరిశీలించి క్రిస్టియన్ ఆచారము ప్రకారము స్మశాన వాటిక కదలుటకాదనియు మరియు ప్రజోపయోగము కొరకైననూ పై స్థలమును తీసుకొనరాదని నిర్ణయించిరి.

క్రిస్టియన్ కమ్యూనిటీ మతపరమైన ఆచారముల దృష్ట్యా పై సర్వే నెం. లలో భూ అధిగ్రహణమును విరమించుకొనుటకు వుడా ఉపాధ్యక్షుల వారు ఉద్దేశించిరి. ఉపాధ్యక్షుల వారి నిర్ణయము ఆమోదమునకు సమర్పించడమైనది.

కావున పై ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా భూ అధిగ్రహణ సంఘమును కోరడమైనది.

222 ఆమోదించడమైనది

Pthu